بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**నేడు ప్రతి అహ్మదీ కోట్లాను కోట్ల దురూద్, శాంతి ప్రార్థనలు తమ హృదయపూర్వకముగా సింహాసనమునకు పంపవలెను. ప్రజల తుపాకుల గోలీల కంటే అధికముగా శత్రువును అంతము చేయుటకు ఈ దురూద్ ఉపయోగపడును.**

*హజ్రత్ అమీరుల్ ముఅమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 16.01.2015 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, తస్మియ, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తి చదివిరి.

اِنَّ اللّٰهَ وَمَلٰٓئِكَتَهٗ يُصَلُّوْنَ عَلَى النَّبِيِّ ۭ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا صَلُّوْا عَلَيْهِ وَسَلِّمُوْا تَسْلِيْمًا

(అల్ అహ్‌జాబ్ : 7,18) అనగా కనుక మీకు సాధ్యమైనంత వరకు అల్లాహ్‌కు భయపడుము. వినుము, విధేయులగుము. ఖర్చు చేయుము. మీ కొరకిది ఉత్తమమైనది. పిసినారి తనము నుండి రక్షింపబడు వారే విజయులగు వారు. మీరు అల్లాహ్‌కు ఉచితమైన అప్పునిచ్చినచో అతడు దానిని మీ కొరకు పెంచును. మిమ్ములను క్షమించును. అల్లాహ్ గుణగ్రహీత, వివేకవంతుడు.

అల్లాహ్ తఆలా తమ ప్రవక్తపై తమ కరుణలను పంపుచున్నాడని ఈ సూక్తి స్పష్టము చేయుచున్నది. అతని దేవదూతలు కూడ నబీ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు దుఆలు చేయుచున్నారు, వారి కొరకు కరుణను యాచించుచున్నారు. ఇటువంటి పరిస్థితిలో ఈ నబీసల్లల్లాహు అలైహి వసల్లం ప్రగతిని నివారించుటకు లేదా తగ్గించుటకు వివిధ కుట్రలు, కుతంత్రాలను వినియోగించదలచిన వారు ఎన్నటికి సఫలము కాలేరు. వీరి ఈ కుట్రలు, కుతంత్రాలు అల్లాహ్ ఈ ప్రియమైన నబీ సల్లల్లాహు అలైహి వసల్లం కు ఎలాంటి నష్టము కలిగించలేరు. ఏ ఉద్ధేశముతో అల్లాహ్ వారిని పంపినాడో అల్లాహ్ కృపానుసారము అది అందుచూ పోవును. నేటి కాలములో ఈ ఉద్ధేశమును పొందుటకు వారి నిజమైన ప్రియుడిని పంపి ఇస్లాం అందమైన బోధనను వ్యాపింపజేయు నూతన ద్వారములను తెరిచెను. వారి సల్లల్లాహు అలైహి వసల్లం వ్యతిరేకులు ఇంతకు ముందెన్నడు సఫలము కాలేదు, సఫలము కాలేరు కూడ. ఇది అల్లాహ్ నిర్ణయము. ఏ ప్రాపంచిక ప్రయత్నము ఇస్లాంకు లేదా ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లకు నష్టము కలిగించగలదనే ఆలోచన, వ్యాకులత ఇక నిజమైన ముస్లింకు వుండకూడదు. అల్లాహ్ ప్రియమైన, సంపూర్ణ, పరిపూర్ణ సందేశహరునిపై అనన్య సంఖ్యలో దురూద్, సలాం పంపమని ఒక నిజమైన ముస్లింకు అల్లాహ్ బాధ్యత విధించెను. ఈ నబీ సల్లల్లాహు అలైహి వసల్లం పనిని అభివృద్ధి పరచువారిలో చేరి అల్లాహ్, అతని దేవదూతల మాటను అనుసరించుచు అనన్య సంఖ్యలో దురూద్, సలాం మనము ఆంహ్జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై పంపవలెను.

కొద్ది రోజుల క్రితం ఫ్రాన్స్‌లో కొన్ని సంఘటనలు సంభవించినవి. ముస్లిం అనబడు కొందరు ఈ

పత్రిక కార్యాలయముపై దాడి చేసి 12 మందిని హతమార్చిరి. దాని గురించి సంక్షిప్తముగా చెప్పి దురూద్ చదువవలెనని నేను అహ్మదీయులకు, జమాఅత్ సభ్యులకు సూచించితిని. హత్యలతో ఇస్లాంకు విజయము లభించదు, వారి సల్లల్లాహు అలైహి వసల్లపై దురూద్ పంపడంతో మనము మన ఉద్దేశములో సఫలమగుదుము. ఈ దాడి వలన తప్పుడు ప్రతిస్పందన ఎదురగునని, ఎదురు కావచ్చును, ఇదే వారితో ఆశించవచ్చునని కూడ నేను చింతను తెలిపియుంటిని. తప్పుడు ప్రతిస్పందన చూపి వారు మరల లేఖాచిత్రములను ప్రచురించిరి. అవి మనకు మరల బాధ కలిగించెను. ప్రతి నిజమైన ముస్లింకు బాధ కలిగించవలెను. ఈ ఉగ్రవాదములో ఏమి సాధించిరి. ఈ చర్య ప్రపంచములోని అనేక దేశములలో ఇస్లాం బోధన పట్ల అపోహను కలిగించుటయే కాక చనిపోవుచున్న శత్రువును జీవింపజేసే పాత్ర పోషించెను. ఇస్లాం ప్రేమానురాగ బోధన త్వరగా ప్రపంచమును ఇస్లాం నీడన చేర్చగలదని ఇస్లాం నామమున హింసకు దిగుచున్న ముస్లిం వర్గములు అర్థము చేసుకొనునుగాక! వీరిని పట్టించుకునే బదులు అనవసరములతో కూడిన వీరిని వీడి వేరే అగుము. సమస్యను అల్లాహ్‌కు అప్పగించవలెను. నా వద్దకే రావలసియున్నందున వారీ చర్యలకు మూల్యము చెల్లించక తప్పదని అల్లాహ్ తెలిపెను..

నేను చెప్పినట్లు అభిప్రాయ స్వేచ్ఛ కలదని ఈ అనవసర పత్రికకు వ్యతిరేకంగా నున్న అనేకులు ఈ సంఘటన అనంతరం దీని పక్షమున చేరిరి. వీరిలో కొందరు న్యాయ ప్రియులు, వివేకవంతులు కూడ యున్నారు. ఆం॥హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అపనిందను ద్వేషించుచు ఇందుకు ఈ పత్రికను బాధ్యత వహించవలసినదని అనిరి. ఉదా॥ చార్లె ఏబ్దే అను ఈ పత్రిక వ్యవస్థాపక సభ్యుడు హెన్రీ రెసల్ ఇట్లనిరి. ఈ పత్రిక చిత్రించిన లేఖా చిత్రములు ఉద్రిక్తత కలిగించే విధముగా యున్నవి. ఈ బాధ్యాతారహితమైన చర్య వలన సంపాదకుడు తన సిబ్బందిని మృత్యువు ఒడిలోకి చేర్చెను. గత కొన్ని సంవత్సరముల నుండి వీరు చేయుచున్న కార్యములు మా ప్రాథమిక పాలసీకి విరుద్ధమైనవి.

పోప్ కూడ చాలా మంచి అభిప్రాయమును వ్యక్తపరచిరి. అభిప్రాయ స్వేచ్ఛ అనగా పూర్తిగా స్వాతంత్ర్యమిచ్చుట కాదు. ప్రతి ధర్మమునకు ఒక మర్యాద గలదు. దానిని గౌరవించుట తప్పనిసరి. నా సమీప మిత్రుడు (ఒక ఉదాహరణతో వారి ప్రయాణముల రూపకల్పము చేయువారు) నా తల్లిని శపించినచో లేదా దూషించినచో నేనతని చెప్పపై కొట్టుదును, అతను కూడ అదే ఆశించవలెను. ఏది ఏమైనప్పటికి ఒకరి భావములను రెచ్చగొట్టుట మంచిది కాదు. వారు భావాలను రెచ్చగొట్టిరి కనుక ఇది వారి పొరపాటే. ఎంతో స్వచ్ఛమైన అభిప్రాయమును పోప్ వెల్లడించిరి. నేడు మీడియా ప్రపంచమును ఆవహించినది. ఎక్కడైనా అగ్ని రగిలించుటలో, చల్లార్చుటలో, అశాంతిని కలిగించుటలో, పీడనమును నిరోధించుటలో పెద్ద పాత్ర పోషించును. యు.కె., ఇతర మీడియా కూడ మొదటి సారి మమ్ములను మా ప్రతిస్పందన, అభిప్రాయమును కోరినది. ఈ హత్య ఇస్లాం బోధనకు విరుద్ధమైనదని మేము చెప్పినాము. దీని గురించి మేము చింతించుచున్నాము. కాని అభిప్రాయ స్వేచ్ఛకు కొన్ని హద్దులుండవలెను. లేనిచో ఇతరుల భావాలను రెచ్చగొట్టువారు ప్రపంచములో అశాంతిని నెలకొల్పుటకు బాధ్యులగుదురు. ఇదియేకాక ఇంకా కొన్ని విషయములు వివరముగా ప్రస్తావించబడినవి. యు.కెలో స్కై న్యూజ్, ఫై.బిబి., రెడియో ఎల్.బిసి.,

బి.బి.సి.లీడర్స్., లండన్ లైవ్., ఇంకా బయటి టీ.వీలున్నాయి. ఫ్యాక్స్ టీ.వి., సి.ఎన్.ఎన్., కెనడా పత్రికలున్నాయి. యూనాన్, ఐర్లాండ్, ఫ్రాన్స్, అమెరికా వివిధ పత్రికలు మన అభిప్రాయమును వెలువడించినవి. దీని ద్వారా ఎన్నో మిలియన్ ప్రజల వరకు ఇస్లాం నిజమైన అభిప్రాయము, బోధన చేరినది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రియుని సంస్థ వారితో నేర్చుకున్నందున ఇస్లాం నిజమైన దిశను ప్రపంచమునకు చూపుట ఇప్పుడు దైవ నిర్ణయము. తప్పుడు ప్రతిస్పందన అశాంతికి కారణమగునని తమ తమ పరిధిలో సందేశమందించుట మన బాధ్యత. ప్రస్తుత స్థితులు మరల రెచ్చిపోయి ప్రపంచములో అగ్ని రాజేసుకొనును. అనంతరం ఈ అగ్ని నలువైపుల వ్యాపించు అగ్ని అగును. దీనిని ఇప్పుడు ప్రపంచము భరించలేదు. కనుక తప్పుడు ప్రతిస్పందనతో ప్రజలను రెచ్చగొట్టకుము, అల్లాహ్ శిక్షను ఆహ్వానించకుము. అల్లాహ్ ప్రపంచమునకు వివేకము ప్రసాదించుగాక!

يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا صَلُّوْا عَلَيْهِ وَسَلِّمُوْا تَسْلِيْمًا అనగా అల్లాహ్ మనకు సూచించిన ఈ మార్గమున నడుచుట కూడ ఒక అహ్మదీయుని అతి పెద్ద కర్తవ్యము. ఈ అంశము గురించి నేనిప్పుడు కొన్ని హదీసులు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పంక్తులను ప్రవేశపెట్టెదను. ఇవి దురూద్ షరీఫ్ ప్రాముఖ్యత, దాని ప్రయోజనములను కూడ వివరించును. మేము ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రేమించునట్లు మనము ప్రకటింతుము. ఈ ప్రేమ వలన ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి అనుచిత వాఖ్యలు చేయబడినప్పుడు లేదా ఏదేని రకంగా అనుచిత విషయము వారితో జోడించబడినప్పుడు మా హృదయము ముక్కలగును. కాని ఈ ప్రేమ నిజమైన వ్యక్తము, దాని ప్రయోజనము ఏ విధముగా కలుగును. దీని గురించి హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ (రజి) ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా పై అధికంగా దురూద్ పంపిన వ్యక్తి ప్రళయ దినమున అందిరికంటే నాకు దగ్గరగా యుండును. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నిజమైన ప్రేమను తెలుపుటకు, దాని ఫలితముగా మనకు వారి సామీప్యము లభించుటకు దురూద్ షరీఫ్ చదువవలెను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రవచించినట్లు హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించిరి. ప్రపంచములో నాపై అందరి కంటే ఎక్కువ దురూద్ పంపిన వ్యక్తి ప్రళయ దినమున దాని ప్రమాదముల నుండి, భయంకర సందర్భముల నుండి సురక్షితముగా, మోక్షము పొందిన వ్యక్తిగా యుండును. అల్లాహ్, అతని దేవదూతల దురూదే సరిపోయేది. మీరు దురూద్ పంపి విశ్వాసులకు పుణ్యము దక్కే ఒక అవకాశము అల్లాహ్ కల్పించెను.

దుఆ చేయు సరైన పద్ధతి గురించి ఒక కథనమిట్లు గలదు. హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నమాజ్ చదివి మీరు కూర్చున్నప్పుడు అల్లాహ్‌ను ప్రశంసించుము, అనంతరం నాపై దురూద్ పంపుము, తర్వాత వారు కోరిన దుఆ చేయవచ్చును.

హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనినట్లు నేను విన్నానని హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ బిన్ ఆస్ కథనమిట్లు గలదు. ముఅజ్జిన్ అజాన్ ఇచ్చినట్లు మీరు వినగా అవే పదములను మీరు పలుకుము. తర్వాత నాపై దురూద్ పంపుము. నాపై దురూద్ పంపిన వ్యక్తిని అల్లాహ్ పది రెట్లు కరుణించును.

నా కొరకు అల్లాహ్‌తో మాధ్యస్థమును యాచించుము. నా కొరకు అల్లాహ్‌తో మాధ్యస్థము యాచించిన వ్యక్తికి సిఫారసు అనివార్యమగును.

అందుకే హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. దుఆ ఆకాశము భూమి మధ్య నిలిచిపోవును. నబీ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపనంత వరకు అందులోని ఏ ఒక్క భాగము కూడ అల్లాహ్ ఆస్థానములో ప్రవేశపెట్టబడదు.

దురూద్ చదువుటకు ఏ విధముగా కృషి చేయవలెనో తమ ఒక అనుచరునికి వ్రాయుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి. దురూద్ షరీఫ్ చదువుటలో చాలా శ్రద్ధ వహించుము. తమ ప్రియుల కొరకు ఒకడు శుభము కోరినట్లే ఇష్టము, వినమ్రతతో హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు శుభములను ఎంతో భక్తితో కోరుము. ఈ భక్తి, ప్రార్థనలో ఎటువంటి అల్లిక వుండకూడదు. హజ్రత్ నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో నిజమైన మిత్రుత్వము, ప్రేమ కలిగి యుండవలెను. హృదయపూర్వకముగా దురూద్ షరీఫ్‌లో ప్రస్తావించబడిన ఆ శుభములను ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు కోరవలెను. వ్యక్తిగత ప్రేమకు చిహ్నమేమనగా మానవుడు ఎన్నడు అలసిపోకూడదు, నిరాశ పడకూడదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై కరుణామయుడైన దేవుని శుభములు ప్రత్యక్ష్యమగు ఉద్దేశముతోనే చదువవలెను.

దురూద్ వివేకమును ప్రస్తావించుచు వారిట్లు తెలిపిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దైవ శుభములు అనన్య సంఖ్యలో గలవు. కనుక దురూద్ పంపు వ్యక్తికి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నున్న వ్యక్తిగత ప్రేమ వలన ఆ అసంఖ్యాక శుభములలో తమ భక్తి ప్రకారము భాగము లభించును.

అనంతరం దురూద్ షరీఫ్ చదువు కారణమును తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హృదయములో నున్న స్వచ్ఛత, విశ్వసనీయత వలన వారి సల్లల్లాహు అలైహి వసల్లం కర్మలు అల్లాహ్ దృష్టిలో ఎంతో సంతోషించదగ్గవైనవి. భవిష్యత్తులో కృతజ్ఞతగా అందరు శాశ్వతముగా దురూద్ పంపవలెనని అల్లాహ్ ఆజ్ఞాపించెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. స్థిరత్వము పొందుటకు దురూద్ షరీఫ్ ఒక అద్భుత సాధనము. అలవాటు, ఆచారముగా కాక రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అందము, ఉపకారమును దృష్టిలో యుంచుకొని వారి స్థానములు, దశల ప్రగతి కొరకు దురూద్ షరీఫ్ చదువవలెను. ఫలితముగా దుఆ ఆమోదపు తీపికరమైన, రుచికరమైన ఫలము మీకు లభించును.

మరల వారిట్లనిరి. ఈ కాలము ఎంతో శుభకరమైన కాలము. అల్లాహ్ (ఆ కాలములో కూడ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి తప్పుడు విషయములు చెప్పబడుచుండెను.) కేవలము తన కరుణతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వైభవమును బహిరంగపరచుటకు, ఇస్లాం సహాయమునకు ఆకాశము నుండి ఒక వ్యవస్థను ఏర్పరచెను. ఇస్లాం కొరకు తమ హృదయములలో బాధ కలిగియున్న వారిని నేను ప్రశ్నించదలచితిని. అల్లాహ్ దృష్టిలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవము లేకుండెనా. అల్లాహ్ (మీరు తుపాకులు, కర్రలు పట్టుకొని హత్యలు చేయమని ఇక్కడ అల్లాహ్ తెలుపలేదు). వ్యతిరేకుల

నోరు మూయించి వారి సల్లల్లాహు అలైహి వసల్లం వైభవము, పవిత్రతను ప్రపంచములో వ్యాపింపదలచలేదా. అల్లాహ్, అతని దేవదూతలు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపుచున్నారు. ఈ అవమాన సమయములో ఈ శాంతి దుఆల భహిర్గత ఎంతో అవసరము. దానిని ఈ సంస్థ రూపంలో అల్లాహ్ వ్యక్తపరచెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్ధేశమును పూర్తి చేయుటకు నేడు అధికముగా దురూద్ షరీఫ్ చదువుట ప్రతి అహ్మదీయుని కర్తవ్యము. అల్లాహ్ పిలుపునకు సమాధానమిచ్చు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రేమికులమను ప్రకటణను పూర్తి చేయువారమగుగాక! ఈ ప్రేమ హక్కు చెల్లించుటకు నేడు ప్రతి అహ్మదీ కోట్లాను కోట్ల దురూద్, సలాం తమ హృదయపూర్వక వేదనతో సింహాసనమునకు పంపవలెను. ప్రజల తుపాకుల గోలీల కంటే అధికముగా శత్రువును అంతము చేయుటకు ఈ దురూద్ ఉపయోగపడును.

దురూద్ చదువు పద్ధతిని వివరించుచు వారిట్లనిరి. చిలుక వలె ఇతర ప్రజలు చదివే విధముగా చదువకుము. వారికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎలాంటి స్వచ్ఛత యుండదు. పూర్తి శ్రద్ధతో కూడ వారు తమ ప్రవక్త కొరకు దైవ శుభములను యాచించరు. ఆది నుండి అంతిమ దినము వరకు ఇంతటి గొప్ప స్థాయి గల వ్యక్తి ఎవరు రాలేదు, రాలేడను ఆలోచన, విశ్వాసముతో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గుర్తు చేసుకున్న తర్వాత దురూద్ షరీఫ్ చదువవలెను. నాకు పుణ్యము లభించును లేదా ఏదేని స్థాయి కలుగుననే ఉద్ధేశము, ఆలోచనతో దురూద్ చదవకూడదు. అల్లాహ్ సంపూర్ణ శుభములు హజ్రత్ రసూలె మఖ్బూల్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరించవలెనని, వారి వైభవము ఇహ, పరలోకములో ప్రకాశించవలెననే ఉద్ధేశముతో చదువవలెను. ఇదే ఉద్ధేశముతో వరుసగా రాత్రింబవళ్ళు ప్రత్యేక సంకల్పముతో చదువవలెను. తమ హృదయములో ఇంత కంటే ఎక్కువ ఆలోచన యుండకూడదు. స్థిరమైన మనసుతో ఈ పని చేయవలెను.

ఈ విధముగా దురూద్ షరీఫ్ చదివినచో అది ఆచారము, అలవాటు కాదు. నిస్సందేహముగా విచిత్ర కాంతులు వెలువడును. అధికముగా దుఃఖకర స్వరము ఇందుకు చిహ్నము. నిద్ర, జాగారము ఒకటయ్యేలా ఈ శ్రద్ధ కనిపించవలెను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నోట వెలువడిన దురూద్ షరీఫే ఉత్తమమైనది.

**اللهم صل على محمد و على آل محمد كما صليت على ابراهيم و على آل ابراهيم انك حميد مجيد۔**

**اللهم بارك على محمد و على آل محمد كما باركت على ابراهيم و على آل ابراهيم انك حميد مجيد۔**

ఒక నిష్పాపరుని నోట వెలువడిన పదములలో శుభముండును. కనుక నిష్పాపరుల నాయకుని నోట వెలువడిన పదములు అనగా దురూద్ షరీఫ్‌లో ఎంత శుభముండునో గమనించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దీనినే నేను చదివెదను. సంఖ్యను పాటించవలసిన అవసరము లేదు. విధేయత, ప్రేమానురాగము, ఆప్యాయత, శ్రద్ధతో చదువవలెను. ఒక అసాధారణ, దుఃఖకర ప్రభావము ఏర్పడే వరకు చదువవలెను. మనసులో ఉత్తేజము, స్పష్టత ఏర్పడవలెను. అల్లాహ్ ఈ ఉత్తేజమును మనందరిలో పుట్టించుగాక! సింహాసనమునకు చేరు విధముగా మన హృదయముల నుండి దురూద్ వెలువడవలెను. ఈ విధముగా దురూద్ చదివే వారి సంఖ్య జమాఅత్‌లో పెరుగుగాక! ఇది జమాఅత్ పరంగా జమాఅత్ అభివృద్ధికి కారణమగును.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు గారి దురూద్ చదివే విధానము నాకు చాలా నచ్చినది.

మనలోని కొందరు దీనికి సమీప విధానములో చదువుదురు. కాని ఈ విధానమును నేను మీ ముందు ప్రవేశపెట్టదలచితిని. దీని వలన దురూద్‌తో పాటు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో వ్యక్తిగత ప్రేమ ఒక నూతన మార్గములో పెరుగును. జమాఅత్ ప్రగతి కొరకు ఒక నూతన ఆలోచన కలుగును. వారొక చోట ఇట్లనిరి. నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సమాధి వద్దకు దుఆ చేయుటకు పోయినప్పుడు నేనీ విధానమును పాటింతును. మొదట రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు దుఆ చేయుదును. తర్వాత హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కొరకు దుఆ చేయుదును. దుఆ ఇట్లు చేయుదును. ఓ నా ప్రియమైన అల్లాహ్! ఈ నిష్టాపరులకు కానుకగా అందించుటకు నా వద్ద ఏమియును లేదు. నా వద్ద నున్న వస్తువులు వారికి ఎలాంటి ప్రయోజనము కలిగించలేవు. కాని నీ వద్ద సర్వము గలదు. ఓ అల్లాహ్! నీవు నాపై ఉపకారము చేయుచు స్వర్గములో వారికింతకు ముందు అందించబడని ఒక కానుక అందించుము. ఈ క్రొత్త కానుక రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు అందించబడనిప్పుడు ఇది ఎవరి తరపుననో అను విషయము కూడ తప్పక రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలుపబడును. ఇటువంటి సందర్భమున వారి హృదయము అల్లాహ్ ఆస్థానములో సాష్టాంగమై ఓ అల్లాహ్! అతనికి కూడ మా తరపున ఉత్తమ ఫలితమందించుమని దుఆ చేయుదురు. فَحَيُّوْا بِاَحْسَنَ مِنْهَا ప్రకారము దురూద్ పంపువానికి ఆ దుఆ తిరిగి లభించును. అతని స్థాయి పెరుగును. ఈ రకముగా ఎటువంటి అన్యారాధన కార్యము చేయకుండానే మనము స్వయముగా లబ్ది పొందవచ్చును. జాతికి ప్రయోజనము కలుగును. అనగా జాతి, వ్యక్తిగత లాభములు రెండు లభించును. జమాఅత్ అభివృద్ధి చెందినప్పుడు, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపేవారి సంఖ్య పెరిగినప్పుడు వ్యతిరేకుల సంఖ్య స్వచ్ఛందంగా తగ్గుకుంటూ పోవును.

మరో విషయము కూడ నేను చెప్పదలచితిని. **اللهم صل على محمد**, **اللهم بارک علی محمد** రెండు వేరు వేరు ఎందుకని కొందరు సందేహపడుదురు. దీని సమాధాన సారాంశము ఏమనగా **اللهم صل على محمد** లో వారి శాసన విజయము, శాశ్వతముగా కొనసాగుటకు, వారి సమాజపు పక్షమున వారి సిఫారసు పొందుటకు దుఆ గలదు. **اللهم بارک علی محمد** లో వారి గౌరవము, వైభవము, స్థానము, నిష్టాపరత సదా కొనసాగుటకు దుఆ గలదు.

జుమా నమాజ్ తర్వాత ఇద్దరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు కూడ హుజూర్ చదివించిరి. (1) గౌ॥ మౌల్వీ అబ్దుల్ ఖాదిర్ ఢిల్లీ దర్వేష్ ఖాదియాన్ గారు 10 జనవరి 2015 తేదీన 97 సం॥ వయసులో మృతిచెందిరి. اِنَّا لِلّٰهِ وَاِنَّا اِلَيْهِ رَاجِعُوْنَ. రెండవ ప్రపంచ యుద్ధము సమయమున పోప్ గారికి వారు ఇస్లాం సందేశమందించిరి. తారీఖె అహ్మదియ్యత్ సంపుటి 2లో ఈ సంఘటన హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని హయాంలో పోప్‌కు ఇస్లాం సందేశము" అను శీర్షికన ప్రస్తావించబడినది. అల్లాహ్ వారి స్థానములను పెంచుగాక! (2) ముబారక బేగం భర్త బషీర్ అహ్మద్ హాఫిజ్ ఆబాది దర్వేష్ గారు 3 జనవరి 2015 తేదీన 83 సం॥ వయసులో మృతి చెందిరి. అల్లాహ్ వారి స్థానములను పెంచుగాక!

✡✡✡

Khulasa Khutba Juma Huzure Anwar 16 January 2015
*Translated By Hafiz Syed Rasool Niyaz For Telugu Desk*
From: Nazarath Nashr-O-Isha'ath, Qadian, Distt:Gurdaspur, Pin:143516, Punjab